18వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

బుధవారం 25 సెప్టెంబర్ 2024 | పేజీలు : 10


## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...



మొయినాబాద్ మేజర్ న్యూస్ : ఆడపడుచుల పెళ్లిళ్లు చేసే తల్లి దండ్రులకు ప్రభుత్వం చేయూ తనిస్తున్న చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం మొయినాబాద్ మండల అభివృద్ధి కార్యాలయంలో తాసిల్దార్ గౌతమ్ కుమార్ ఆధ్వ ర్యంలో నిర్వహిం చారు ఈ కార్య క్రమంలో 33 మందికి 33.03. 828 లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని తాసిల్దార్ గౌతం కుమార్ అన్నారు మిగతా 2లో

# బలవంతపు బదిలీలు..!

▶▶ వికారాబాద్ మున్సిపల్‌లో ఉద్యోగుల బదిలీలు ▶▶ అందరి ఉద్యోగులను ఒకే సారి బదిలీ చేయడం మున్సిపల్ చరిత్రలో తొలిసారి ▶▶ ఆయా శాఖలో పని చేసే ఉద్యోగులను ఇతర సెక్షన్‌లకు మార్పు ▶▶ ఓ ప్రజా ప్రతినిధి ప్రయోజనం కోసమే ఈ బలవంతపు బదిలీ అనే ఆరోపణలు..! ▶▶ ఈ బదిలీలతో మరింత కుంటు పడనున్న మున్సిపల్ అభివృద్ధి

వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): వికారాబాద్ మున్సిపల్‌లో రోజు రోజుకు అనేక రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మున్సిపల్ పాలకవర్గానికి కేవలం మూడు నెలలు మాత్రమే పదవి కాలం ఉండడంతో ఆ పాలకవర్గానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిదులు వారి అధికార స్పీడు పెంచారు. ప్రస్తుతం వారి స్పీడు మున్సిపల్ ఉద్యోగులపై చూయించినట్లు తెలుస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులు ఒక శాఖలో విధులు నిర్వహించి బదిలీలు చేస్తే మరో శాఖలో పని చేయాలంటే కొంత ఇబ్బందులకు లోను అవుతుంటారు. మళ్ళీ ఆ శాఖలో ఉండే నియమ నిబంధనలు తెలుసుకునేందుకు చాలా సమయమే పడుతుంది. ఒక ఉద్యోగిని ఆ శాఖలో నుంచి తొలగించి మరో శాఖలో వేస్తే ఇతర ఉద్యోగుల సపోర్ట్ తో ఎలాగో నెట్టుకురావొచ్చు. కానీ ఏకంగా మున్సిపల్‌లో పని చేసే అందరూ అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను బదిలీ చేసే తంతు వికారాబాద్ మున్సిపల్‌లో చోటు చేసుకుంది. దీంతో వికారాబాద్ మున్సిపల్‌లో పని చేసే ఉద్యోగులు గందరగోళంకు లోనవుతున్నట్లు తెలుస్తుంది. ఎన్నో ఏళ్లుగా ఆయా



వికారాబాద్ మున్సిపల్ కార్యాలయం

శాఖలో పని చేసే ఉద్యోగులను బదిలీ చేయడం సర్వ సాధారణం. కాని ఇతర శాఖలపై ఎలాంటి అవ గాహన లేని ఉద్యోగులను ఆ శాఖలకు కేటా యించడంతో పలు సమస్యలకు ధారి తీస్తుంది మిగతా 3లో

## దళిత యువకులపై ఎస్ఐ జులుం..!!

●విచారణ పేరుతో చిత్రవధ ●పోలీసుల దెబ్బలు తట్టుకోలేక స్టేషన్‌లో నుంచి పరారైన యువకుడు ●ఎస్ఐపై చర్య తీసుకోవాలని బాధిత కుటుంబాలు పోలీస్ స్టేషన్ ముందు ధర్నా ●మర్పల్లి ఎస్ఐ సురేష్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు


ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని పిఎస్ ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి/మర్పల్లి,మేజర్‌న్యూస్(సెప్టెంబరు 24):విచారణ పేరుతో ఇద్దరు దళిత యువకులను అదుపులోకి తీసుకొని పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. మిగతా 3లో


ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు.

## పాడిరైతులకు రూ.50కోట్ల బకాయి బిల్లుల మంజూరు

★రాష్ట్ర మంత్రి దుద్దిల్లకు ఏఎమ్‌సి మాజీ చైర్మన్, విజయడైరీ చైర్మన్, కాంగ్రెస్ సీనియర్‌నేతల కృతజ్ఞతలు ★ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో మాడ్గుల విజయడైరీలో 10వేల లీటర్ల ట్యాంకు ఏర్పాటుకు రూ. 30లక్షలు మంజూరు : ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి


మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఏఎమ్‌సి, విజయడైరీ చైర్మన్లు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): తెలంగాణ పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పాడిరైతులకు 50కోట్ల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం విడుదల చేసినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. మాడ్గుల విజయడైరీలో 10వేల లీటర్ల సామార్థ్యం కలిగిన ట్యాంకు ఏర్పాటుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మిగతా 2లో

## ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా చేపట్టాలి

**- తెలంగాణ సీఈఓ సుదర్శన్ రెడ్డి - వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24) : ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డి అన్నారు. ఎస్ఎస్ఆర్–2025లో భాగంగా నిర్వహిస్తున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను కట్టుదిట్టంగా చేపడుతూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ నెట్ 2.0 తదితర అంశాలపై కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... ఓటరు జాబితా సవరణలో






భాగంగా కొనసాగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియ వేగవంత మయ్యిందని, వారం రోజుల వ్యవధిలోనే 55 శాతం నుండి 95 శాతానికి చేరుకుందని జిల్లా కలెక్టర్లు, ఏఈఆర్‌ఓలు, బీఎల్‌ఓలు, సూపర్వైజర్లను అభినందించారు. అయితే మరో ఐదు రోజుల వ్యవధి మాత్రమే మిగిలి ఉన్నందున గడువులోపు ఇంటింటి సర్వేను అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో బీఎల్‌ఓలు, సూపర్వైజర్లు తప్ప నిస రిగా ప్రతి ఇంటిని, తమ పరిధిలోని ప్రతి పోలిం గ్ కేంద్రాన్ని తప్పక సందర్శించాలని, తద్వారా ఓటరు జాబితాలో ఎలాంటి సాంకేతిక తప్పిదాలు చోటు చేసుకునేందుకు అవకాశం ఉండదని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్దీకరణ ప్రక్రియను ఓటరు ముసాయిదా జాబితా వెలువరించడానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. మిగతా 2లో

# పాడిరైతులకు రూ.50కోట్ల బకాయి బిల్లుల మంజూరు

**మొదటిపేజీ తరువాయి...** 30లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. ఈమేరకు పాడిరైతులకు బకాయి బిల్లులు చెల్లించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, కాంగ్రెస్ సినియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డిలతో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబును కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు ఏఎమ్‌సి మాజీ చైర్మన్ వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలనకు లభిస్తున్న ఆధరణను చూసి ఓర్వలేక విపక్ష పార్టీల నేతలు కాంగ్రెస్‌పై బురదజల్లాలని చూస్తున్నాయన్నారు. గత పదేండ్ల కాలంగా అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేయలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామి మేరకు 2లక్షల రూపాయల లోపు పంట రుణాలను మాఫీ చేసి అన్నదాతలను ఆదుకున్నట్లు వివరించారు. అంతేగాకుండ ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి తో 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు , 500రూపాయలకు వంటగ్యాస్ సిలిండర్ పంపిణీ వంటి బృహత్తర పథకాలను పకడ్బందీగా అమలుచేస్తున్నట్లు బి.కె.ఆర్ వివరించారు. రాబోవురోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను అమలుచేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామిలను తూచా తప్పక అమలుచేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. విపక్ష పార్టీలు కాంగ్రెస్‌ను బద్నామ్ చేయడమే పనిగట్టుకొని అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవపట్టించాలన చూస్తున్నా వారి ప్రయత్నాలను ప్రజలు విశ్వసించేస్థితిలో లేరని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా విపక్ష పార్టీలు కాంగ్రెస్‌ను విమర్శించడం మాని తెలంగాణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పాటునందించాలని భట్టు కిషన్‌రెడ్డి కోరారు.

# ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా చేపట్టాలి

**మొదటిపేజీ తరువాయి...** పోలింగ్ కేంద్రం కొనసాగుతున్న ప్రదేశాన్ని తెలియజేసేలా ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. అదేవిధంగా ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న ఫారం 6, ఫారం 6 ఏ, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలన జరపాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు అన్ని పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. శాశ్వత ప్రాతిపదికన ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు క్షేత్ర స్థాయిలో సేకరించి, ఎన్నికల సంఘం నియమనిబంధనలకు అనుగుణంగా నోటీసు జారీ చేసిన మీదట అలాంటి వారి పేర్లను జాబితా నుండి తొలగించాలని తెలిపారు. డెమోగ్రాఫికల్ సిమిలారిటీలు కలిగిన వాటిని జాబితా నుండి తొలగించేందుకు ఇంటింటి సర్వే కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని, దీనివల్ల ఎన్నికల సమయంలో హడావుడి పడాల్సిన అవసరం ఉండదని అన్నారు. ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని, ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, ఎస్ఎస్ఆర్ -2025తో ముడిపడిన అంశాలను ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు. వారితో సమావేశాలు నిర్వహించే సందర్భంగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాల్సిందిగా నోటీసుల ద్వారా కోరాలని సీఈఓ సూచించారు. కొత్త ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించిన వివరాలను సకాలంలో సమర్పించాలని అన్నారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు కోసం పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్లకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎన్నికల విభాగం అధికారి నాగార్జున, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు రెండు ఆవులు మృత్యువాత

**- రైతు ఆదుకోవాలని డిమాండ్ - తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత**



యాచారం మేజర్ న్యూస్ ( సెప్టెంబర్,24): మండల పరిధిలో మాల్ గ్రామపంచాయతీ సమీపంలో కిషన్ పల్లి లో సోమవారం సాయంత్రం ఉరుముల మెరుపులతో భారీ వర్షానికి రైతు కలకొండ నరసింహ పొలములో పిడుగుపాటుకు రెండు ఆవులు మృత్యువాత పడ్డాయి. రెండు ఆవులకు 1.50 లక్షలు నష్టపరిహారం అయిందని రైతు కుటుంబం కన్నీరు మున్నూరు గా బాధపడ్డారు. గ్రామస్తులంతో రైతును ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే స్థానికంగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ విషయం తెలుసుకొని రైతును పరామర్శించి, ఆవుల ముత్తువాతను పరిశీలించారు.

తహసిల్దార్ అయ్యప్ప కు వినతిపత్రం అందజేత:.



పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి చెందాయి, రైతు కలకొండ నరసింహను ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ అయ్యప్పకు వినతి పత్రం మంగళవారం అందజేశారు. ఆయన స్పందించి మృత్యువాత పడ్డ ఫిర్యాదు మేరకు రైతును ఆదుకునే ప్రయత్నంలో ప్రభుత్వానికి తెలియజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బండారి శేఖర్, నీలం చక్రపాణి, ఎల్లపల్లి రాజు, చెలిమల్ల బాలకృష్ణ ,జకర్త రవి రావుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించాలి

**- ఇబ్రహీంపట్నం విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతల వినతి**



మాట్లాడుతున్న విశ్రాంత ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షులు బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు యాదయ్యలు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): దశాబ్దాల కాలంగా ప్రభుత్వ శాఖల్లో సేవలందించి పద వీ విరమణ పొందిన 600మంది విశ్రాంత ఉద్యోగులకు తమ ఇబ్బందులు, సాదక బాదకాలను చర్చించుకునేందుకు వీలుగా గతంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహంపట్నం తహసీల్ధార్ కార్యాలయం ఎదుట ప్రభుత్వం 120 చదరపు గజాల స్థలాన్ని కేటాయించి షెడ్డు నిర్మించడం జరిగిందని ఇబ్రహీంపట్నం విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షులు బి. రాంరెడ్డి, ఉపాధ్యక్షులు ఎన్. యాదయ్యలు తెలిపారు. కాగా ఇబ్రహీంపట్నం నూతన తహసీల్ధార్ కార్యాలయాన్ని నిర్మించే క్రమంలో అట్టి షెడ్డును తొలగించిన అధికారులు ఇప్పటివరకు విశ్రాంత ఉద్యోగుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణం చేపట్టకపోగా కనీసం గతంలో కేటాయించిన స్థలాన్ని సైతం చూపడం లేదని వారు వాపోయారు. ఈమేరకు తమ సంఘానికి గతంలో కేటాయించిన 120 చదరపు గజాల స్థలంను అప్పగించడంతో పాటు షెడ్డు నిర్మాణం చేపట్టేలా చర్యలకు ఈ యేడాది జూలై 10న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన ఆయన పెన్షనర్ల కొరకు 120 గజాల స్థలాన్ని ప్రభుత్వం తరఫున కేటాయించుటకు అంగీకరించి రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు సిఫారస్ చేసినట్లు తెలిపారు.అదే విధంగా తమ సమస్యను మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం రూపంలో మరోమారు నివేదించడం జరిగిందని విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షులు బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు యాదయ్యలు వివరించారు.



విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు చేసిన వినతి ప్రతి

**పరిశుభ్రతే లక్ష్యంగా స్వచ్ఛత హిసేవా కార్యక్రమంలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలి : మున్సిపాలిటీ కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి**







తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 22) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో పరిశుభ్రతే లక్ష్యంగా స్వచ్ఛత హిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి పేర్కొన్నారు. స్వచ్ఛత హిసేవ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్-22 వ తేదీన ప్రపంచ నదుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తుర్కయంజాల్ మాసబ్ చెరువు పరిసర ప్రాంతంలో శుభ్రం చేసి నీటిలోని వ్యర్థాలను తొలగించారు.ఈ సందర్భంగా కమీషనర్ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ రెండవ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛత హిసేవ కార్యక్రమాలలో మున్సిపాలిటీ ప్రజలు అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజలు నీటి వనరులను ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పుల్లగుర్రం కీర్తన విజయానంద్ రెడ్డి, సానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఈ.ఈ హరీష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికైనా కల్యాణ లక్ష్మి చెక్కులు రాని వారు ఉంటే నిరాశ పడవద్దని వచ్చే విడుదల వారికి కూడా వస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పిఎసిఎస్సి చైర్మన్ చంద్రారెడ్డి టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్ మాజీ ఎంపీటీసీ రామ్ రెడ్డి మహేందర్ ముదిరాజ్ జంగారెడ్డి సాకలి గూడెం రాజు గౌడ్ భిక్షపతి కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఎంఎంటిఎస్‌ను షాద్‌నగర్‌కు పొడగించండి

**- ఎంపి డికె అరుణకు బిజేపి నేతల వినతి**



షాద్‌నగర్, మేజర్ న్యూస్: ప్రస్తుతం శంషాబాద్ వరకు ఉన్న ఎంఎంటిఎస్ రైలును షాద్‌నగర్ వరకు పొడగించాలని కోరుతూ మంగళవారం బిజే పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణను కలసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన ఎంఎంటిఎస్ రైలు షాద్‌నగర్‌కు వస్తే చిరు వ్యాపారులు, రైతులు, ఉద్యోగస్థులు, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రతి రోజు 5 వేల మంది ఎంఎంటిఎస్ ద్వారా ప్రయాణం చేస్తారని, అదేవిదంగా హంద్రీ ఎక్స్‌ప్రెస్‌ను మలక్‌పేటలో ఆపడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. పలు విషయాలపై ఎంపి డికె అరుణ సానుకూలంగా స్పందించిందని, సంబందిత శాఖ మంత్రి దృష్టికి తీసుకువెల్లి సమస్య పరిష్కారం అయ్యే విదంగా చూస్తానని హామీ ఇచ్చనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోమన్ సింగ్, చేగు సుధాకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష విజయవంతం చేయండి : మల్తూంకర్ శివాజీ

కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24): రైతు రుణామాపి కోసం 26-9-2024 గురువారం కేశంపేట మండల కేంద్రంలో రైతులతో కలసి అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఉదయం 10 గంటలకు రైతు రుణమాపి కాని, రైతుల కోసం ఒక్కరోజు నిరసన దీక్ష చేపడుతున్నుందున, రైతులు ఆధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఓ ప్రకటనలో రైతు ఐక్య వేదిక నాయకులు మల్తూంకర్ శివాజీ తేలిపారు.

# బలవంతపు బదిలీలు..!

**మొదటిపేజీ తరువాయి...** దీంతో వారు ఆ శాఖల ఉండే విధి విధానాలు తెలియక మనస్థపానికి గురి కాక తప్పదు. ఉదాహరణకు... ఎలక్ట్రీషియన్ గా విధులు నిర్వహించే వారిని శానిటేషన్ సెక్షన్‌కు, శానిటేషన్ నుండి టిపిఓకు, టిపిఓ నుండి రెవెన్యూకు, రెవెన్యూ నుండి అడ్మినిస్ట్రేషన్‌కు ఇలా ఇష్టానుసారంగా బదిలీలు చేయడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఓ ప్రజా ప్రతినిధి వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలోని అన్ని సెక్షన్స్ లల్లో తమకు అనుకూలంగా ఉన్న సిబ్బందిని పెట్టుకోవాలని, అందులో జరిగే వ్యవహారాలు తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ బదిలీలు జరిగాయని ఉద్యోగులు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు.

**పాలకులకు బదిలీల బాధ్యత ఉండదు** 2019 మున్సిపల్ యాక్టు ప్రకారం ప్రతి మున్సిపల్‌లో ప్రజల అవసరాలు, అభివృద్ధి కోసం, ప్రజల వినతి మేరకు మున్సిపల్ కమీషర్ ఉద్యోగులను బదిలీ చేసే అధికారం ఉంటుంది. ఈ ఉద్యోగులను బదిలీ చేయడంలో మున్సిపల్ పాలకులకు ఎలాంటి బాధ్యత ఉండదు. కేవలం కలెక్టర్ లేదా కమీషనర్‌లకు మాత్రమే బాధ్యత ఉంటుంది. ప్రజల అవసరాల కోసం, అభివృద్ధి కోసం వివిధ కారణాలతో ఒకరిద్దరి ఉద్యోగులను ఇతర సెక్షన్‌లకు మార్చడం సాధారణమే.. కాని వికారాబాద్ మున్సిపల్‌లో మాత్రం ఒకే సారి అందరి ఉద్యోగులను వేరు వేరు సెక్షన్‌లకు మార్చడం గమనార్హం. ఇలా చేయడంతో ఆయా శాఖలపై పట్టు రావడానికి ఉద్యోగులకు కొన్ని నెలల సమయం పడుతుంది. దీంతో మున్సిపల్ అభివృద్ధి కుంటు పడే ఆస్కారం లేకపోలేదు. ఇందులో ప్రధానంగా మున్సిపల్ పాలకుల ప్రయోజనం కోసం బదిలీలకు శ్రీకారం చుట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**మున్సిపల్ చరిత్రలో తొలిసారి** వికారాబాద్ మున్సిపల్ చరిత్రలో ఒకే సారి అన్ని శాఖల ఉద్యోగులను బదిలీ చేయడం ఇదే మొదటి సారి. గతంలో ఉద్యోగుల వినితి మేరకు ఆయా శాఖల ఉద్యోగులను ఇతర శాఖలకు మార్చడం చూసాం.. కాని ఒకే సారి ఇతర సెక్షన్‌లకు మార్చడం ఇదే తొలి సారి అని ఉద్యోగులు అసహానం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా మున్సిపల్ అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎలాంటి చర్యలు తీసుకున్న పట్టణ ప్రజలు స్వాగతించక తప్పదు.

# మాతా శిశు మరణాలు తగ్గించాలి

★ జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24)ః జిల్లాలో మాతా శిశు మరణాలు జరుగకుండా పూర్తి స్థాయిలో నియంత్రణ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ సమావేశపు హాల్లో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్:రఘునాథ స్వామి తో కలిసి ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... మాత శిశు మరణాలను నియంత్రించడం కోసం వైద్యాధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పూర్తి స్థాయిలో సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గర్భిణుల వివరాలు నమోదు చేసుకునే విధంగా ప్రజలలో అవగా హన కల్పించాలని చెప్పారు. అవసరమైన పరీక్షలను నిర్వహిస్తూ సుఖ ప్రసవం అయ్యే విధంగా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా వైద్యాధి కారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణుల ఆరోగ్య దృష్ట్యా, రక్తహీనత సమస్య లేకుండా అవసరమైన మందులను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా పాల్గొన్నారు.

# దళిత యువకులపై ఎస్ఐ జులుం..!!



.పోలీసులు కొట్టడంతో బాధితుని కాలుపై గాయం.

**మొదటిపేజీ తరువాయి...** స్టేషన్ లో పోలీసుల దెబ్బలకు తట్టుకోలేక ఒక యువకుడు పోలీస్ స్టేషన్ నుంచి పరారీ అయ్యాడు. ఈ విషయమై బాధిత కుటుంబాలు పోలీస్ స్టేషన్ ముందు ధర్నాకు దిగారు. వారికి మద్దతుగా బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆందోళనకు దిగడంతో ఉద్రృత పరిస్థితి నెలకొంది. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.....ఒక కేసుల విచారణ కోసం మర్పల్లి ఎస్ఐ సురేష్ కొందరు పోలీసులతో మంగళవారం తెల్లవారుజామున మర్పల్లి మండలం పట్లూరు గ్రామానికి చెందిన మర్పల్లి ప్రవీణ్ కుమార్,నవీన్ కుమార్‌లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం పోలీసులు ఆ దళిత ఇద్దరి యువకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. పట్లూరు గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని శవం దొరికింది. ఈ విషయమై మర్పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో పట్లూరు గ్రామానికి చెందిన మర్పల్లి రాములు అనే మతిస్థిమితం సరిగ్గా లేని ఆ వివాహిత వ్యక్తి గత వారం రోజుల క్రితం నుంచి కనిపించకుండా పోయాడు. ఈ విషయమై ఆ వ్యక్తి కుటుంబ సభ్యులు వెతికిన ప్రయోజనం లేకపోయింది. పట్లూరు శివారులో గుర్తు తెలియని వ్యక్తి శవం లభించడంతో ఎవ రో వ్యక్తులు మర్పల్లి రాములు మిస్సింగ్ విషయమై పోలీసులకు సమాచారం అందించారు. దీనితో ఇదే కేసు విషయమై అనుమానితులుగా ఇద్దరు దళితుల యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ పేరుతో కాళ్లపై చేతులపై తోలు బెల్టుతో కొట్టారు. పోలీసుల దెబ్బలకు తట్టుకోలేక మర్పల్లి ప్రవీణ్ కుమార్ పోలీసులను నెట్టివేసి స్టేషన్ నుంచి పరారీ అయ్యాడు. పోలీసులు వెంబడించి పట్టుకునే ప్రయత్నం చేసిన దొరకలేదు. స్టేషన్ లో ఉన్న మరో దళిత యువకుడు నవీన్ కుమార్‌ను పోలీసులు చేతులపై తోలు బెల్టుతో కొట్టి చిత్రవధ చేశారు. వాళ్ల కాళ్లు చేతులు పోలీసులు కొట్టిన దెబ్బలకు వాచిపోయాయి. అంతేకాకుండా ఇదే కేసు విషయమై దళిత యువకుల తల్లిదండ్రులు మర్పల్లి మొగులయ్య,శ్యామలమ్మలను పోలీసులు విచారణ పేరుతో స్టేషన్ కు పిలిపించి కూర్చో పెట్టారు. ఇలా పోలీసులు మానసికంగా వేధించారు. ఈ విషయమై పోలీస్ స్టేషన్ నుంచి పరారీ అయినా మర్పల్లి ప్రవీణ్ కుమార్ మీడియాకు పోలీసు ఉన్నతాధికారులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు సమాచారం అందించారు. దీంతో వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ దళిత యువకులపై పోలీసుల వైఖరిని ప్రశ్నించడానికి మర్పల్లి పోలీస్ స్టేషన్ కు రావడంతో పరిస్థితి ఉద్రృతంగా మారింది. పోలీసులు ఉద్దేశపూర్వకంగా బిఆర్ఎస్ పార్టీ



పోలీసులు కొట్టడంతో బాధితుని చేతికి గాయం

కార్యకర్తలపై వేధింపులకు పాల్పడుతున్నారని పోలీసులను ప్రశ్నించడంతో పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేయడంతో పరిస్థితి ఉధృతంగా మారింది. తమకు న్యాయం చేయాలంటూ దళిత కుటుంబాలు పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. పరిస్థితి చేయి జారిపోకుండా మోమిన్ పేట సిఐ నవీన్ కుమార్, నవాబుపేట,మోమిన్‌పేట ఎస్ఐ లను కొందరు పోలీసులను మర్పల్లికి రప్పించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. బాధితులకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మద్దతు పలకడంతో వారంతా పోలీస్ స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేయడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఈ విషయం తెలియగానే వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి హుటా హుటిన మర్పల్లి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఈ కేసు విషయమై మోమిన్ పేట సిఐ నవీన్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ....ఒక కేసు విషయంలో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని విచారించామని పోలీసులు వారిని కొట్టలేదని తెలియజేశారు. ఇందులో నుంచి ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి పరారీ అయ్యాడని వివరించారు. ఇదే విషయమై వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ బాధిత కుటుంబాలతో వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి కి మర్పల్లి ఎస్ఐ సురేష్ పనితీరుపై ఫిర్యాదు చేశారు. మర్పల్లి ఎస్సై సురేష్ అధికార పార్టీ నాయకులకు కొమ్ము కాస్తూ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తూ అక్రమ కేసులు వేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై విచారణ జరిపి దళిత యువకులను దండించిన ఎస్ఐ పై చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# చెరువులో పడి వ్యక్తి మృతి



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24)ః చెరువు అలుగు దాటుతుండగా కాలుజారి చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మోమిన్‌పేట్ మండల పరిధిలో చోటుచేసుకుంది. మంగళవారం మండల పరిధిలోని టేకులపల్లి గ్రామానికి చెందిన మన్నె రాములు (53) కూలి పని నిమిత్తం ఇంటి నుండి వెళ్లగా చెరువు యొక్క అలుగు దాటుతున్న క్రమంలో కాలుజారి నీళ్లలో పడ్డాడు. ఆకస్మికంగా చెరువు అలుగులో పడటం వల్ల ఈత రాక మునిగి మృతి చెందాడు మృతుని భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాట్లు తెలిపారు.

# అక్రమ ఇసుక నిల్వాలపై స్పందించని అటవీ శాఖ అధికారులు



ధారూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24)ః గత కొద్ది రోజులు గా భారీ వర్షాల కు వాగులు వంకల్లో ఇసుక మేటలు వేసింది. దీంతో కొందరు గుర్తు తెలియని ట్రాక్టర్ యజమానులు అక్రమ సంపాదన లక్ష్యంగా వాగులు వంకల్లోంచి ఇసుకను తోడి అటవీ ప్రాంతంలో రవాణాకు అనుకూలంగా ఉన్న ఖాళీ స్థలాల్లో నిల్వ చేశారు. స్థానికుల సమాచారంతో పలు పత్రికలు పరిశీలించి పత్రికల్లో ప్రచురించిన సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరించడం గమనార్హం.

అధికారుల నిర్లక్ష్యానికి ప్రభుత్వ ఆదాయానికి గండీ

అటవీ సంపదను ఎవరైనా అక్రమార్కులు స్వాధీనం చేసుకున్న లేదా అక్రమాలకు పాల్పడుతున్నట్లు అయితే వారిని గుర్తించి దానిని స్వాధీనం చేసుకోవాలి. కానీ వాగులు వంకల్లోంచి ఇసుకను కొందరు గుర్తుతెలియని ప్రవేట్ వ్యక్తులు తీసి అటవీ ప్రాంతంలో రవాణాకు అనుకూలంగా ఉండే ప్రాంతంలో కనీసం 30 నుండి 40 ట్రాక్టర్లు నిల్వ చేశారు. ఈ నిల్వాలను ప్రభుత్వ సంబంధిత అధికారులు దానిని సీజ్ చేసి వేలం వేసి దానిని విక్రయించగా వచ్చే నిధులను ప్రభుత్వ ఖజానా లో జమ చేయాలి. కానీ ఓ అటవీ శాఖ అధికారి ఇసుక డంపులను గుర్తించి ద్వంసం కొన్ని పత్రికల్లో వివరణ ఇవ్వడం విడ్డూరంగా ఉందని స్థానికులు నవ్వుకుంటున్నారు. సుమారు 30 నుండి 40 ట్రాక్టర్లు ఉన్న ఇసుక నిల్వాలను తమ సిబ్బందితో వంశం చేసి నేర్పించామనడం సాధ్యమేనా అనే అనుమానాలు ప్రజలలో వ్యక్తం అవుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే ప్రభుత్వాధికారులే ప్రభుత్వ ఖజానాకు నష్టం చేస్తున్నారని కొందరు మేధావులు అంటున్న మాట. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆ ఇసుక నిల్వాలను తహసిల్దార్ సమక్షంలో సీజ్ చేసి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలనే మాటలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి.

CHANGE OF NAME

I, MOHAMMED HABEEB SHAIK, S/o. Abdul Kadir Shaikh, R/o. H.No. 1-15/F32, Kargil Colony, Kodangal, Vikarabad Dist., T.S. My Name is mentioned in Aadhar Card as MOHAMMED HABEEB SHAIK, S/o. Abdul Kadir Shaikh and Pan Card as MOHAMMED HABEEB SHAIK, S/o. Abdul Kadir Shaikh and Passport as MOHD HABEEB KADIR SHAIKH, S/o. Abdul Kadir Shaikh. All Names are belongs to me and one and same.

సూర్య

బుధవారం
25 సెప్టెంబర్ 2024

# ప్రాథమిక దశలోనే రోగాలను గుర్తించాలి : డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ : దీర్ఘ కాలిక రోగాలయిన బిపి, షుగర్ వంటి వ్యాదులను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స పొందాలని షాద్‌నగర్ డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి సూచించారు. స్వచ్ఛత ఈ సేవ పక్షోత్సవాలల్లో బాగంగా మంగళవారం మండల పరిధిలోని మొగిలిగిద్దలో ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందరంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో 30 ఏళ్ళు దాటిన ప్రతి ఒక్కరు బిపి, షుగర్ టెస్ట్‌లు చేసుకోవాలని తెలిపారు. సరైన సమయంలో మందులు వాడితే హార్ట్ అటాక్ ప్రమాదం నుండి తప్పించుకోవచ్చన్నారు. తెలంగాణ ప్రభుత్వం బిపి, షుగర్ పేషెంట్లకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తుందని ఆమె తెలిపారు. అదేవిదంగా సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రవీణ, ఇంచార్జ్ ఎంపిడివో జయంత్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర జే శ్రీనివాస్, సూర్ వైజర్ చంద్రకళ, గ్రామ కార్యదర్శి బాషీద్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి : ప్రిన్సిపాల్ చిన్నపురెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 24) ః విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని చేవెళ్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నాపురెడ్డి అన్నారు. షాబాద్ మండలంలోని పీఆర్ఆర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఖో-ఖో గేమ్స్ నిర్వహించారు. ఈ పోటీల్లో చేవెళ్ల, శంకర్‌పల్లి, షాబాద్ మూడు మండలాల విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో అండర్-14 గర్ల్స్ ఖోఖో విభాగంలో చేవెళ్ల ఆదర్శ పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతిని సాధించారు. షీల్డ్‌ను విద్యార్థులు ప్రిన్సిపాల్ చిన్నపురెడ్డికి అందజేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... క్రీడలు పిల్లల జీవితాలలో ప్రాధాన పాత్ర పోషిస్తాయి. క్రీడల వల్ల ఎన్నో లాభాలున్నాయి. నిజానికి, పిల్లలకి ప్లేగ్రౌండ్‌కు అలవాటు చేయడం ఎంతో మంచిదని పిల్లలు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఎదిగేందుకు క్రీడలు ఉపయోగపడతాయన్నారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా స్థాయిలో జరిగే ఖోఖో పోటీలకు స్కూల్ నుండి మీనా, నందిని,స్నేహిత ముగ్గురు విద్యార్థులు సెలెక్ట్ అయ్యారని పీడీ ఆంజనేయులు తెలిపారు. అనంతరం విద్యార్థులు అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



# శక్తి కొలది అందరికీ బాలాపూర్ లడ్డు ప్రసాదం అందించే ప్రయత్నం చేస్తా...

★బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలను శంకర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 24): ప్రపంచ ప్రసిద్ధి చెందిన బాలాపూర్ లడ్డూను ఈ సంవత్సరం తాను దక్కించుకోవడం తన పూర్వజన్మ సుకృతమని ఈ లడ్డూను అందరికీ అందించే ప్రయత్నం చేస్తానని బిజెపి సీనియర్ నాయకుడు మాజీ సింగిల్ విండో చైర్మన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. బాలాపూర్ నివాసి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బాలపూర్ గణనాథుని నవరాత్రుల ఉత్సవాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న ఆది దేవుని ప్రసాదం లడ్డు గ్రామస్తులతోపాటు శక్తి కొలది అందరికీ అందజేస్తానని ఈ సంవత్సరం వినాయక చవితి సందర్భంగా లడ్డును దక్కించుకున్న భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి పేర్కొన్నారు. పవిత్ర చారిత్రాత్మకమైన లడ్డును కైవసం చేసుకున్న కొలన్ శంకర్ రెడ్డి ఈ సందర్భంగా బాలాపూర్ గ్రామంలోని ప్రతి పౌరుడికి గడపగడపకు లడ్డు ప్రసాదం పంపిణీ చేశారు. అదే విధంగా మండల రెవెన్యూ కార్యాలయంలో, మున్సిపల్ ఆఫీసులో, మీడియా సోదరులకు, పోలీసు వారికి, కూడా లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. గ్రామంలోని పౌరులకు ఎవరికైనా ప్రసాదం అందకుంటే ప్రతి పేదవాడికి అందే వరకు పంపిణీ చేస్తామని అన్నారు. లడ్డు ప్రసాదం కోసం భాగ్యనగరం తెలంగాణ ప్రాంతాల నుండి చరవాణి ద్వారా కావాలని అనేక కాల్స్ వస్తున్నాయని అందరికీ అందజేస్తానని ఈ సందర్భంగా కొలను శంకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కొలన్ శంకర్ రెడ్డి కుటుంబం, సంరెడ్డి కుటుంబం, శంకర్ రెడ్డి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ద వహించాలి : ఎంపీడీవో సరిత



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంపై శ్రద్ద వహించాలని ఎంపీడీవో సరిత సూచించారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం మండంలోని పలు గ్రామ పంచాయతీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య శిభిరాలు చేసి బి.పి, షుగర్, డెంగ్యూ, టైపాయిడ్ పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేసి పలు చూచనలు చేశారు. మిగిలిన గ్రామ పంచాయతీలలో 26 వ తేదిన వైద్యశిభిరాలు ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

★కస్తూర్భాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినిలకు స్వచ్ఛతా హిసేవా అంశంపై వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి భార్గవి, ఎంపీవో గీత, ఏపీవో రవిందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, టీఏలు,ఈసి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యార్థులచే స్వచ్ఛత హి సేవా ప్రతిజ్ఞ...



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 24)ః స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని 17వ వార్డులో గాయత్రి టెక్నో స్కూల్ విద్యార్థులచే స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఈఈ సంపత్, జవాన్లు, స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో గుర్రెపుడెక్క తొలగింపు...



మణికొండ, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 24)ః స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని 7వ వార్డులో ఉన్న ఇబ్రహీం బాగ్ చెరువు వద్ద మున్సిపల్ సిబ్బందితో కలిసి గుర్రెపు డెక్కను తొలగించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువులో ఇష్టానుసారంగా చెత్తను వెయరాదని చెరువులను కలుషతం చేయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ సంపత్, జవాన్లు, స్కూల్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

## అంగన్‌వాడి టీచర్ అనురాద



కొందుర్గు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 24 ) : పౌష్టికాహారంతోనే ఆరోగ్యం మెరుగుపడుతుందని అంగన్‌వాడి టీచర్ అనురాద అన్నారు. మంగళవారం కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్ గ్రామంలో అంగన్ వాడి సూపర్ వైజర్ జోత్స్న పోషన మాసమ్ ప్రజజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆనురాద మాట్లాడుతూ... బాలలకు సరియైన సమయంలో ఆకుకూరలు అందిస్తే ఎదుగుదలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. పరిపూర్ణ ఆరోగ్యానికి కూరగాయలు, పండ్లు, పాలు, గ్రుడ్లు, తీసుకుంటే వ్యాది నిరోదక శక్తి పెంపొందుతుందని అన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు ప్రతి రోజు అంగన్‌వాడి పాఠశాలకు పంపించాలని తెలిపారు. చిన్నారులు రేపటి తరాలకు బాద్యతగల పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలోఅంగన్‌వాడి ఆయాలు చిన్నారుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గోన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24) : స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని ఇంటింటికి చేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని నార్సింగి మున్సిపల్ అధికారులు తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో మహిళలతో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలతో స్వచ్ఛతపై ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, జవాన్లు మహిపాల్, జనార్ధన్‌రెడ్డి, వంశీ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్బన్ పార్క్ పనులను సమీక్షించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

★ పనులను వెను వెంటనే పూర్తి చేయాలి

★ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24)ః తాండూరు పట్టణ సమీపంలోని అంతా రం గుట్ట దగ్గరలోని అడవిలో 110ఎకరాల్లో ఏర్పాటు అవుతున్న ఆర్బన్ పార్క్ పనుల గురించి మంగళవారం నాడు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమీక్షా జరిపారు హైదరాబాద్ నగరంలోని తన నివాసానికి అటవీ శాఖకు చెందిన అధికారులను పిలిపించి పూర్తి వివరాలు రాబట్టి తగిన చూచ నలు, సలహాలు చెప్పి అర్బన్ పార్క్ కు సంబందించిన నమూనా చిత్రాన్ని పరిశీలించారు. అర్బన్ పార్క్ లో ఏర్పాటు చేయబోయో యోగ షెడ్, వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్స్ ప్లే గార్డన్, వాచ్ టవర్ తదితర పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే ఆదేశాల ఇచ్చారు. అలాగే బషీరాబాద్ మండలంలోని మైల్వార్, జలల్ పూర్, నీళ్ల పల్లీ, గ్రామశివారు సరిహద్దుల్లో నెలకొని ఉన్న భూ సమస్య లపై ఎమ్మెల్యే చర్చించారు ఇదిలా ఉండగా తాండూరు పట్టణానికి దగ్గరలో ప్రశాంత వాతావరణంలో ఏర్పాటు అవుతున్న ఆర్బన్ పార్క్ పై అందరి దృష్టిఉంది ఎప్పుడు.. ఎప్పుడు అంటూ అందరు ఎదురు చూస్తున్నారు ఎమ్మెల్యేజరిపిన సమీక్షా లో తాండూరుకు చెందిన అటవీ శాఖ అధికారులు రాజేందర్, పిర్యా నాయక్, తో పాటు పలువురు నేతలు ఉన్నారు.

# మానసిక, అంగవైకల్యం రుగ్మతలు కలిగిన చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 24): మానసిక, అంగవైకల్యం, బుద్ధిమాంధ్యం లాంటి రుగ్మతలు కలిగిన చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. మంగళవారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఆకార్, ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో ఇప్పటికే 3,825 మంది చిన్నారుల్లో వివిధ రుగ్మతలను గుర్తించడం జరిగిందని తెలిపారు. వైద్య శిబిరాన్ని జిల్లా డీఎంహెచ్‌వో పాల్వన్‌కుమార్, వైద్య సిబ్బందితో పరిశీలించారు. శిబిరంలో 350 మంది చిన్నారుల్లో హైరిస్క్‌గా గుర్తించి మరో 38 మందికి అంగవైకల్యం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. జిల్లా కలెక్టర్ బొంరాస్‌పేట్‌కు వస్తున్నారని తెలుసుకున్న మండలంలోని ఎన్కెపల్లి గ్రామ రైతులతో పాటు మరి కొంత మంది రైతులు రైతు వేదికకు చేరుకొని ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ కాలేదని కలెక్టర్‌కు వివరించారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ రుణమాఫీ కాని రైతులు అధైర్యపడొద్దని, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ



వర్తిస్తుందన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతుల వివరాలను సేకరిస్తున్నట్లు, పరిశీలన పూర్తితో రుణమాఫీ వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రవీందర్‌యాదవ్, వైద్యులు హేమంత్‌కుమార్, తహసీల్దార్ పద్మావతి, ఇంచార్జ్ ఎంపీడీవో వెంకటన్నగౌడ్, అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తుల డేటా ఎంట్రీలో అధికారుల నిర్లక్ష్యం


★ కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శిఉప్పలి మల్కయ్య



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24)ః కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తులు అధికారుల నిర్లక్ష్యం మూలంగా సరిగా డేటా ఎంట్రీ చేయకపోవడంతో సామాన్య ప్రజల మైన మేము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. దీనిపై ప్రభుత్వం పథకాలు అమలు కానీ లబ్ధిదారులు మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పాడంతో మంగళవారం యాలాల ఎంపీడీవో పుష్పలీల హామీ ఇవ్వడం జరిగింది కార్యాలయంలో కేవీపీస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం)ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ.... తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని గ్రామాల్లో కొందరికి పథకాలు అమలు కావడంతో పథకాలు రానీ నిరుపేదలు అయోమయానికి గురై ఎంపీడీవో ఆఫీస్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంటు బిల్లు పక్కింటి వారికి జీరో బిల్లు వచ్చినప్పటికీ తమకు ఎందుకు రాలేదని ఆవేదన గురవుతున్నారు.గ్యాస్ బిల్లు సైతం గ్రామాల్లో కొంతమందికి వచ్చాయని మాకెందుకు రాదని మేము నిరుపేదలమేనని వాపోతున్నారు. ఇప్పటికైనాప్రభుత్వ అధికారులు స్పందించి నిరుపేదలైన లబ్ధిదారుల డేటా ఎంట్రీని సరిగా చేసి ప్రభుత్వ పథకాలు అమలు అయ్యేలా చూడాలని ఆయా గ్రామాల నిరుపేదలు కోరుతున్నారు. ఆరు గ్యారంటీలు అందరికి అమలయ్యేలా చూడాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో హామీ ఇచ్చి సామాన్య ప్రజలను ఇబ్బందులు తప్పడం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కొప్పుల నర్సిములు, మండలంలోని వివిధ గ్రామాల బాధితులు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ పాత అలైన్మెంట్‌నే కొనసాగించాలి

★ కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన బాధ్యత రైతులు



నవాబుపేట మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24)ః రీజినల్ రింగ్ రోడ్డు మార్చిన అలైన్మెంట్ రైతులను నష్టపరిచే విధంగా ఉందని దీనితో రైతులు బికారులుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలంలోని ట్రిబుల్ ఆర్ రోడ్డుకు భూములు పోతున్న బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కు బాధిత రైతులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ... పాత అలైన్మెంట్ రిజినల్ రింగ్ రోడ్డు చీమలదారి నుండి పూలపల్లి పెట్రోల్ పంపు వరకు మొదటగా నిర్ధారించడం జరిగిందని అన్నారు. చీమల్ దారి, మాదిరెడ్డిపల్లి, వట్టిమీనే పల్లి, పులుమామిడి, లింగంపల్లి, నారేగూడ,పూలపల్లి పశ్చిమ భాగాలను కలుపుతూ వెళ్లిందన్నారు. ఈ పాత అలైన్మెంట్ ద్వారా ట్రిబుల్ ఆర్ రోడ్డు ఎక్కువ భాగం ప్రభుత్వ భూముల మీద నుండి వెళ్తుందని, ఈ అలైన్మెంట్ రైతులను అతి తక్కువగా నష్టపరిచే విధంగా ఉండేదని, కానీ కొత్త అలైన్మెంట్‌కు దాదాపు రెండు కిలోమీటర్లు తూర్పు వైపుకు మళ్లిస్తూ మార్కింగ్ చేయడంతో సాగు చేస్తున్న భూముల మీదుగా వెళుతుందని



అన్నారు. ఈ కొత్తగా మార్చిన అలైన్మెంట్ రైతులను నష్టపరుస్తుందని, సంవత్సరానికి మూడు పంటలు పండే భూమిని నాశనం చేయవలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సారవంతమైన భూముల్లో ఉన్నటువంటి కొన్ని వందల కొద్ది బావులను, బోర్లను నాశనం చేయవలసి వస్తుందని దయచేసి రైతులమైన మాకు ట్రిబుల్ ఆర్ రోడ్డు కోసం సానుకూలంగా పరిశీలించి ఎలాంటి నష్టం జరగకుండా న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను, అధికారులను కోరుతున్నామని బాధిత రైతులు తెలిపారు.ఈ వినతి పత్రం అందజేసిన వారిలో పులిమామిడి,మాదిరెడ్డిపల్లి గ్రామాల బాధిత రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలలో యాలాల సోసైటీ చేర్మెన్ సురేందర్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24)ః మండలం పరిధిలోని అగ్గనూర్ గ్రామనికి చెందిన మెడికల్ పాండు కుమారుని జన్మదిన వేడుకలు తాండూరు పట్టణంలోని తులసి గార్డెన్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్గనూరు జిల్లా పరిషత్ పాఠశాల మాజీ ఏఎంసీ చైర్మన్ ఉప్పరి వెంకటయ్య, పేర్కంపల్లి మాజీ సర్పంచ్ యాదయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యం పాలిట సంజీవని సీఎం సహాయ నిధి

## – చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 24) : పేదల ఆరోగ్యం పాలిట సంజీవనిలా సీఎం సహాయ నిధి పథకం తోడ్పాటును ఇస్తున్నదని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యలయం ఆవరణలో మంగళవారం కె.మల్లేశ్వరికి రూ.60వేలు, ఎన్.రేఖకు రూ.27వేలు, బి.ప్రమీల రూ.24వేలు, పి.ఎల్లయ్యకు రూ.13,500లు, చక్రపాణికి రూ.9వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు చైర్మన్ అందించారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేక అనారోగ్యల బారిన పడుతున్న పేదలకు కార్పొరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం ఎంతో తీడ్పాటును అందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్ కురుమ, పోచారం మాజీ ఉసర్పంచ్ ఆకిటి బాల్ రెడ్డి, నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మీసాల రాజేష్ కుమార్, పుట్ట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన అవకాశం అదృష్టంగా భావించాలి : జిల్లా ఎస్పి కె. నారాయణ రెడ్డి



వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24)ః పోలీస్ ఉద్యోగులకు శిక్షణ కాలంలో నేర్చుకున్న విషయాలు సర్వీస్ మొత్తం ఉపయోగపడుతాయని జిల్లా ఎస్పి కె. నారాయణ రెడ్డి పేర్కొన్నారు. టిఎస్‌పిఎలో శిక్షణ పూర్తి చేసుకొన్నా 17 మంది సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందరభంగా ఆయన మాట్లాడుతూ... పోలీస్ డిపార్ట్మెంట్‌లో అధికారులు చేయాల్సిన చెయకూడని పనులను గురించి తెల్సుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు సమయపాలన, క్రమశిక్షణ, నిట్ టర్న్ ఔట్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రజలకు సేవ చేయడానికి పోలీస్ డిపార్ట్మెంట్‌లో ఉద్యోగం రావడం అనే చాలా మంచి విషయమని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ప్రతి ఒక్కరు పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు వచ్చే విధంగా పని చేసి ఒక మంచి పోలీస్ అధికారిగా గుర్తింపు తెచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చిత్రలేఖ జిల్లా స్థాయిలో విద్యార్థి కుమారి సుష్మ

★బడంగ్పేట్ లార్డ్స్ ఓలింపియాడ్ పాఠశాలకు మొదటి బహుమతి

★చిత్రలేఖనంలో జిల్లా స్థాయి లో నిలిచిన విద్యార్థిని అభినందానం



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 24): చిత్రలేఖనంలో బడంగ్పేట్ లార్డ్స్ ఒలంపియాడ్ విద్యార్థి జిల్లా స్థాయిలో మొదటి బహుమతి కుమారి సుష్మకు లభించడంతో ఆ విద్యార్థిని లార్డ్స్ యజమాన్యం అభినందించారు. రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలో గల చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో చిత్రలేఖను జిల్లా స్థాయిలో నిర్వహించారు. బడంగ్పేట్ లార్డ్స్ ఒలంపియాడ్ పదవ తరగతి విద్యార్థి కుమారి సుష్మ మొదటి స్థానంలో నిలవడం గర్వకారణం ఉందని అన్నారు. లార్డ్స్ పాఠశాల సంస్థ చైర్మన్ సిద్దాల బీరప్ప తోపాటు వైస్ చైర్మన్ బైర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థుల ప్రతిభాపాటవాలను వెలికి తీసి వారిని వెన్నంటి ప్రోత్సహించడంలో లార్డ్స్ విద్యా సంస్థలు ఎప్పుడు ప్రాధాన్యతనిస్తాయన్నారు. అనంతరం లార్డ్స్ ఒలంపియాడ్ ప్రిన్సిపాల్ భానురు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థికి ప్రశంస పత్రం అందజేసి అభినందించారు.

## విద్యార్థులకు చదువు తోపాటు మనోవిజ్ఞాన

★వ్యాస రచన పోటీల్లో లార్డ్స్ పాఠశాల జిల్లెలగుడ విద్యార్థిని ప్రతిభ



బాలాపూర్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 24): వ్యాస రచన పోటీల్లోనీ జిల్లాలో రెండవ స్థానం ప్రతిభ సాధించినందుకు మనోజ్ఞను లార్డ్స్ సంస్థల చైర్మన్ సిద్దాల బీరప్ప అభినందించారు. చదువుతో పాటు మనోవిజ్ఞాన పోటీలలో పాల్గొనేలా చిన్ననాటి నుండీ అలవాటు పడేలా లార్డ్స్ పాఠశాలలా లో ఎంతో ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుంది పాఠశాల స్థాయి నుండి జిల్లా స్థాయి వెళ్లినందుకు కృషి చేసినటువంటి ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను చైర్మన్ బీరప్ప మనస్ఫూర్తిగా అభినందించారు. వైస్ చైర్మన్ బైర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... చదువుతో పాటు మనోవిజ్ఞాన పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ కనబ్రిచేలా కృషి చేస్తున్నాం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లార్డ్స్ పాఠశాల డైరెక్టర్ సిద్దాల శ్రీలత మరియు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థిని మ్.న్ మరియన్, ఉపాధ్యాయులు అభినందించారు.

## మాడ్గులలో ఘనంగా సి.ఎం సతీమణి జన్మదిన వేడుకలు



మాడ్గుల, మేజర్న్యూస్ (సెప్టెంబర్ 24): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన అభ్యుధయభారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, పారిజాతమ్మ దంపతుల కుమార్తే, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సతీమణి గీతమ్మ జన్మది వేడుకలను మంగళవారం రేవంత్‌మిత్రమండలి, కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట గీతమ్మ చిత్రపటాన్ని ఉంచి కేక్ కట్‌చేసి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు ఈరమల్ల లక్ష్మమ్మ, ఎర్కలి అంజమ్మ, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులుఈరమల్ల బాలయ్యగౌడ్, గౌని కృష్ణయ్యగౌడ్, సూధిని లక్ష్మారెడ్డి, వెంకట య్య, సయ్యద్ ఇమామ్, సయ్య ద్ సలీం, మెట్టి మహేష్‌గౌడ్, గజ్జె శ్రీకాంత్‌గౌడ్, మారపల్లి శివగౌడ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న దర్శించుకున్న కమ్మెట హనుమాన్ కమిటీ



చేవెళ్ల, మేజర్న్యూస్ (సెప్టెంబరు 24) ః చేవెళ్ల మండల పరిధిలోని కమ్మెట గ్రామ హనుమాన్ దేవాలయ నూతన కమిటీ సభ్యులు మంగళవారం కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయ కమిటీ చైర్మెన్ చెవుల శంకరయ్య మాట్లాడుతూ.... కమ్మెట హనుమాన్ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కోరికలు తీర్చే కొంగుబంగారంగా కొలిచే కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకోడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న వారిలో చైర్మెన్ చెవుల శంకరయ్య, వైస్ చైర్మెన్ తూర్పు కృష్ణ, కమిటీ సభ్యులు, పసులాది ముకుందంగౌడ్, ఇంజమూరి నరేంద్రగౌడ్, ఆశన్నుల మనోహర్‌గౌడ్, బంటు మహేందర్, కరినోళ్ల సత్తయ్య, చెవుల సత్యనారాయణ, నాగుల శంకర్‌గురుప్రసాద్, మోతే శ్రీశైలం, అలువాల కుమార్, పసులాది విజయ్‌గౌడ్, పాపయోళ్ల మహేందర్, పైలు భాస్కర్, మొండివాగు శ్రీనివాస్, చంద్రయ్యల్లా శశివర్ధన్, చెవుల మహేందర్ తదితరులు ఉన్నారు.

## మహేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రావులపల్లి గ్రామస్థులు



చేవెళ్ల, మేజర్న్యూస్ (సెప్టెంబరు 24) ః మాజీ మంత్రి,శాసనమండలి సభ్యులు పట్నం మహేందర్‌రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం శాసనమండలి విప్‌గా నియమించడంతో మంగళవారం నగరంలో ఆయన నివాసంలో రావులపల్లి మాజీ సర్పంచ్ గోటూరి రాంచెంద్రయ్యగౌడ్, ముడిమ్యాల పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, మాజీ వార్డు సభ్యులు పట్లోళ్ల హన్మంత్‌రెడ్డి, గ్రామస్థులు చందన్‌వెల్లి ఆశోక్, చందన్‌వెల్లి రవీందర్, కౌకుంట్ల గోపాల్, పల్లె శ్రీశైలం, గోటూరి విజయ్‌కుమార్, బుర్ల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పిఆర్ టియు మండల ప్రధాన కార్యదర్శిగా నరేందర్ రెడ్డి



మొయినాబాద్ మేజర్ న్యూస్ :మొయినాబాద్ మండల పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శిగా నరేందర్ రెడ్డి నియమితులయ్యారు మండల పరిధిలో మంగళవారం పిఆర్టియు నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో నూతనంగా కమిటీ నియమించగా ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారని తెలిపారు ఆయన మాట్లాడుతూ పి ఆర్ టి యు నా మీద నమ్మకంతో పిఆర్టియు ప్రధాన కార్యదర్శిగా నన్ను నియమించినందుకు తల వంతు సహకారాన్ని సంఘానికి అందిస్తానని ఆయన తెలిపారు తనను ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మొయినాబాద్ మేజర్ న్యూస్ : అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దాసర్ల యాదయ్య(45) తండ్రి బుచ్చయ్య స్వస్థలం శంషాబాద్ మండల పరిధిలో గల గొల్లపల్లి గ్రామం అయితే యాదయ్య నాలుగు సంవత్సరాల క్రితం మండల పరిధిలో గల నాగిరెడ్డి గూడ గ్రామానికి వచ్చి రైతు కూలిగా జీవనం సాగిస్తూ ఉంటున్నాడు అతనితోపాటు అదే గ్రామంలో అతని తమ్ముడైన సంజీవ(38) వారి నానమ్మ జంగమ్మ తో కలిసి నాగిరెడ్డి గూడ గ్రామంలోనే లేబర్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు అయితే సోమవారం రాత్రి యాదయ్య సంజీవ వాళ్ళ మధ్య చిన్నపాటి గొడవ జరిగింది తర్వాత ఎవరి రూమ్ లో వాళ్ళు నిద్రించారు ఉదయాన్నే లేచి తన తమ్ముడైన సంజీవ అన్నను నిద్రలేపేందుకు వెళ్లి చూడగా అతడు మృతి చెంది ఉన్నాడు విషయం తెలుసుకున్న సంజీవ యాదయ్య కూతురుకు పోలీసులకు సమాచారం ఇచ్చారు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని యాదయ్య కూతురు విడగొట్టే శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మంచికోసం పోరాటం చేస్తే అడ్డంకులా..!

– బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి



షాద్‌నగర్, మేజర్న్యూస్ :అందరి మంచి కోసం పోరాటం చేస్తున్న వ్యకికి ఆటంకాలు సృష్టించడం ఎంతవరకు సమంజసమని బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం కిషన్‌నగర్ గ్రామంలో బెల్టు దుకాణాల ఎత్తివేత కోసం నిరాహార దీక్షకు కూర్చున్న శేఖర్‌ను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా తమ గ్రామంలోని బెల్టు షాపుల్లో మద్యం అమ్మొద్దంటూ పోరాటం చేస్తున్న వ్యక్తి టెంట్‌ను అనుమతి లేదంటూ పోలీసులు ఎలా తొలగించడం ఏంటన్నారు. ఈ పరిస్థితి చూస్తుంటే గ్రామ పెద్దలు, పోలీసులు బె ల్టు షాపుల వారితో కుమ్మక్కై వారికి మద్దతిస్తున్నారా అని ఆయన ప్రశ్నించారు. ఇంత ఘోరం తనెప్పుడు చూడలేదని, మంచిపని కోసం ఎవ్వరు పోరాటం చేసినా అందరు సహకరించాలన్నారు. శేఖర్‌కు తన పూర్తి మద్దతు ఉంటుందని , పోలీసులు కూడా సహకరించాలని కోరారు. ఈ విషయంలో ఉన్నతాదికారులకు వినతి పత్రం అందించి బెల్టు షాపుల నిర్మూలనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి నేతలు విఠ్యాల నర్సింలు, వంశీ చంద్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, కుమ్మరి లింగం, కావలి ఆంజనేయులు, బొబ్బిలిగామ కృష్ణయ్య, ఇస్నాతి శ్రీనివాస్, యాదయ్య, బిజ్జ శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువుల వాడకంతో నేల నిస్సారం

–ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త టి.లక్ష్మణ్



చేవెళ్ల, మేజర్న్యూస్ (సెప్టెంబరు 24) ః ఆర్థిక మోతాదులో రసాయన ఎరువుల వాడకం వల్ల నేల నిస్సారమవుతుందని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త టి.లక్ష్మణ్ అన్నారు. ప్రొ.జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం (తాండూరు) ఆధ్వర్యంలో భూసార పరీక్షలు, భూసార ఆధారిత ఎరువుల యాజమాన్యం, పంటల చీడపీడల నివారణలో జీవ రసాయనాల ప్రాముఖ్యతపై మంగళవారం చేవెళ్లలో రైతులకు శిక్షణ ఇచ్చారు. రసాయన ఎరువులు ఎక్కువగా వాడితే అధిక పంట దిగుబడులు సాధించవచ్చన్నది కేవలం ఆపోహ మాత్రమే అన్నారు. దీనివల్ల నేల నిస్సారం అవడమే కాకుండా కాలుస్యం పెరుగుతుందన్నారు. నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, రసాయన ఎరువుల బదులు సేంద్రీయ ఎరువుల వాడకం ద్వారా నేల సారవంతాన్ని కాపాడుకోవచ్చన్నారు. పంటలకు తెగుళ్లు సోకితే వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తల సూచన మేరకే రసాయన ఎరువులు పిచికారి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల ఏడీఏ సురేశ్‌బాబు, వ్యవసాయాధికారి శంకర్‌లాల్, ఏఈవోలు బాలకోటేశ్వర్‌రావు, స్వాతిప్రియ, రమ్య, రైతులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మెన్, వైస్ చైర్మెన్లను సన్మానించిన సమత సైనిక్‌దళ్ సభ్యులు



చేవెళ్ల, మేజర్న్యూస్ (సెప్టెంబరు 24) ః చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మెన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బేగరి రాములును మంగళవారం సమతా సైనిక్‌దళ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఇటివలే ప్రకటించిన నూతన వ్యవసాయ మార్కెట్ పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కేసారం మాజీ సర్పంచ్ కాసుల రమేష్‌గౌడ్, అంజయ్య, రవీందర్, నరేందర్, రాంచెంద్రయ్య, ఖలీల్, మోషిన్ పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి జ్ఞాపకార్థంగా మండల స్థాయి క్విజ్ పోటీలు

★ మండల యువజన సంఘాల సమైక్య ఆధ్వర్యంలో





చౌడాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24): చౌడాపూర్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజు చాకలి ఐలమ్మ జయంతి జ్ఞాపకార్థంగా మండల యువజన సంఘాల సమైక్య ఆధ్వర్యంలో మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి నాంది,ఉద్యమకారిణి,వీరవనిత వీరనారి చాకలి ఐలమ్మ అని తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత,సామాజిక ఆధునిక పరిమాణానికి ధైర్యశాలిగా వెలిసిన వ్యక్తిగా గుర్తింపు నుంచి 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలని సూచించడం జరిగింది.తెలంగాణ ఉద్యమకారుల చరిత్ర విద్యార్థిని,విద్యార్థులకు తెలియాలని మండల స్థాయిలోని క్విజ్ పోటీలను నిర్వహించి వివిధ పాఠశాలల్లోని విద్యార్థులు పాల్గొని వారి యొక్క ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను చాకలి ఐలమ్మ జయంతి రోజు అందజేస్తామని యువజన సంఘాల నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ,పాఠశాల ఉపాధ్యాయ బృందం, పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,సొసైటీ వైస్ చైర్మన్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమాపతి రెడ్డి,అశోక్ కుమార్,చెవ్వ యాదయ్య, సలీం, యువజన సంఘాల నాయకులు వెంకటేష్, చాకలి యాదయ్య, ఎరుకలి కృష్ణయ్య, పుట్ట యాదయ్య, పరిగి రాములు, మణికంఠ, బాలరాజ్, అంజి, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి సమాజ సేవకుడు భాస్కర్ గౌడ్ ఆర్థిక సాయం



దోమ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): దోమ మండల పరిధిలో ని అయినాపూర్ గ్రామంలో చాకలి రామమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. అయినాపూర్ మాజీ సర్పంచ్ ఈడిగి యాదమ్మ జ్ఞాపకార్థం అయినాపూర్ గ్రామ సమాజ సేవకులు అయినటువంటి భాస్కర్ గౌడ్, అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఈడిగి రవికుమార్ గౌడ్, గుడ్ల రాములు, చాకలి అంజిలయ్య, చాకలి శ్రీనివాస్, చాకలి వేణు, చాకలి వెంకటయ్య, చాకలి సాయిలు, చాకలి బాబు, చాకలి రామచంద్రయ్య , మంగలి బిచ్చన్న, బైంయిండ్ల నరిసిములు, బొర్రా మొగులయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24): రుణ రాయితీతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసు కోవచ్చని మే డ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిశ్రమల శాఖ జీఎంప్రశాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రై జెస్ పథకంలో భాగంగా 35 శాతం వరకు తీసుకున్న రుణంలో రాయితీ కల్పి స్తామని తెలిపారు. రాష్ట్ర ఆహార శుద్ధి సంస్థ, పీఎంఎఫ్ఎంఈ ద్వారా అర్హులనుఎంపిక చేయడం జరుగుతుందన్నారు. తీసుకున్న రుణంలో 10 లక్షల వరకు రాయితీ ఉంటుందని, గతంలో వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొం దని వారు ఈ దరఖాస్తులు చేసుకోవడానికి అర్హులని, లబ్ధిదారులు 10 శాతం వాటా కనీసం ఉండాలని అన్నారు. ఆసక్తి కలవారు జిల్లా ఆహార శుద్ధి పరిశ్రమల డీఆర్పీ అమర్ సింగ్ ను ఫోన్. 94934 38347 నంబర్ లో సంప్రదించవచ్చని సూచించారు.

## స్వచ్ఛంద సంస్థకు విరాళాలు అందజేత



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 24): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థులు హైదరాబాద్‌లోని సోచ్ దివ్యాంగుల ఫౌండేషన్‌కు విరాళాలు సేకరించి అందించారు. విద్యార్థులు సేకరించిన విరాళాలు రూ. 23వేలు మంగళవారం పాఠశాలలో ఫౌండేషన్ ప్రతినిధులకు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఫౌండేషన్ ప్రతినిధులు ప్రశాంస పత్రాలు, మెమోంటోలు, మెడల్స్ అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుడు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజప, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు అరుణ, సంగీత, అరుణజ్యోతి, నాజియా, ప్రభాకర్, సనా, మెహెరాజ్ బేగం, నాగేంద్రమ్మ, శకుంతల, జనార్ధన్, సంతోష్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

★ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ అవరహణలో కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా గ్యాస్ సిలిండర్ లబ్ధిదారులకు తహసిల్దార్ మురళీధర్ చేతుల మీదగా ప్రొసిడింగ్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, మాజీ ఎంపీటీసీ ఆనందం, మండల నాయకులు మోత్కూరి వెంకటేష్, ఐలగారి కృష్ణయ్య, భాను, కృష్ణయ్య, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడి పత్రాలు పంపిణీ



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 24): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో చౌకధరల దుకాణం-4లో మంగళవారం కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేకాధికారి దేవేందర్ లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడి గుర్తింపు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికి ప్రభుత్వం గ్యాస్ సబ్సిడిని వర్తింపజేయాలన్నారు. అదే విధంగా ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో మహిళలకు రూ.2500, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్‌లో రూ.1లక్ష 116తో పాటు తులం బంగారం అందించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ కాని అర్హులైన రైతులందరికీ వెంటనే రుణమాఫీని వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

★ మండల స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ మురళీధర్



కుల్కచర్ల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 23): ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ తహసిల్దార్ మురళీధర్ అన్నారు.మండలం కేంద్రంలో గ్యాస్ సబ్సిడీ పత్రాలను ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్,కార్యదర్శి గోపాల్ నాయక్,ఎంపిటిసి ఆనందం, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కడుమూరిబాల్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ మోత్కూర్ వెంకటేష్, రాములు, కృష్ణయ్య రాములు, కృష్ణయ్య, భీమయ్య, మహిళలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ ఎఫ్ఎస్‌సిఎస్ మాజీ మేనేజింగ్ డైరక్టర్ కరుణాకర్‌పై చర్యలు తీసుకోవాలి

యూనియన్ బ్యాంక్ డిప్యూటి జనరల్ మేనేజర్‌కు డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి ఫిర్యాదు

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్, 24): ఘట్‌కేసర్ ఎఫ్ఎస్‌సిఎస్ మాజీ మేనేజింగ్ డైరక్టర్ కరుణాకర్ అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ఆ సంఘ డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి కోరారు. ఈ మేరకు యూనియన్ బ్యాంక్ డిప్యూటి జనరల్ మేనేజర్‌ను కలసి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. సహకార సంఘంలో పని చేసి బదిలీపై వెళ్లిన కరుణాకర్ లీజు పూర్తైన ఇక్కడి ఎఫ్ఎస్‌సిఎస్ గోడౌన్లను తిరిగి లీజు పొడగించారని ఫిర్యాదులో తెలిపారు. పాలకమండలి హైద్రాబాద్ డిఫెన్స్ అకాడమీ సంస్థకు ఇచ్చిన లీజు గడువు ముగియగా ఖాళీ చేయించాల్సి ఉండగా నాడు సదరు సంస్థ బకాయిలను సగం మాఫీ చేశారని, మిగితా సగం బకాయి ఇప్పటి వరకు చెల్లించలేదని ఫిర్యాదులో తెలిపారు. బదిలీపై వెళ్లి బయట నుండి అక్రమాలకు పాల్పడుతున్న కరుణాకర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## తిరుమలలో కల్తీ లడ్డు పై తాండూరులో కదం తొక్కిన హిందువులు

★ పెద్ద ఎత్తున చేపట్టిన ర్యాలీ ★ నిందితు లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



తాండూరు మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): తిరుమలలో జరిగిన కల్తీ లడ్డు పై తాండూరు లో మంగళవారం నాడు హిందువులు కదం తొక్కి కన్నెర్ర చేశారు. కల్తీ లడ్డును తయారు చేసి హిందువుల మనోభావాలు పూర్తిగా దెబ్బ తీశారని వారు మండి పడి పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు విశ్వ హిందూ పరిషత్, హిందూ వాహిని, తెలంగాణ సాదు పరిషత్, గీత సేవా సమితిల ఆధ్వర్యంలో ఈ ర్యాలీ కొనసాగింది. పట్టణంలోని గాంధీ చౌక్, మర్రి చెట్టు కూడలి, నెహ్రూ గంజ్, ఇందిరా చౌక్ వరకు ర్యాలీ సాగింది ఇందిరా చౌక్‌లో మానవ హారం నిర్వహించారు. కల్తీ లడ్డుకు కారణమైన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించలి అని నినాదాలు చేశారు ఎంతో పవిత్రమైన తిరుమలలో ఇలాంటి నీచనికి పాల్పడడం ఘోరం అని వారు మండి పడ్డారు తర్వాత టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు.

# రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి







తుర్కయంజాల్, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 24) : దేశానికి రైతే వెన్నెముక అని, రైతుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం 51వ మహా జనసభ కార్యక్రమాన్ని హెచ్.డి.సి.సి.బి చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య అధ్యక్షతన మున్సిపాలిటీ పరిధిలోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రాష్ట్రంలో రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. రైతుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. సహకార సంఘాలతో రైతులు ఎంతగానో లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అనంతరం టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య మాట్లాడుతూ రైతుల సహకారంతో తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. రైతులకు సబ్సిడీలో యంత్రాలు, పనిముట్లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు చెక్క లక్ష్మమ్మ, సామ సంజీవరెడ్డి, నర్సింగరావు, వంగేటి లక్ష్మా రెడ్డి, కొండ్రు స్వప్న, చాపల యాదగిరి, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణా రెడ్డి, సామ సత్యనారాయణ రెడ్డి, జక్క రాంరెడ్డి, జిట్టా భార్గవి, సంఘం సీఈవో వై.రాందాస్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశికె ఐలయ్య ,కౌన్సిలర్లు కాకుమాను సునీల్, కొండ్రు మల్లేష్, రాగన్నగూడ మాజీ సర్పంచ్ కందాడ లక్ష్మా రెడ్డి, రైతులు కొండ్రు శ్రీనివాస్, బాబయ్య, సంపదీశ్వర్ రెడ్డి, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న ప్రహరీ కూల్చివేత



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ :నీటి ప్రవాహానికి కొందరు అడ్డుగా నిర్మించిన ప్రహరీ గోడలను అధికారులు నేలమట్టం చేశారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని లింగారెడ్డి గూడ వీరమోని చెరువు నీటి ప్రవాహంకు అడ్డుగా గోడలు నిర్మించడం పట్ల మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు గతంలో ఆ స్థలాన్ని సంద ర్శించి అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయం తెలిసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రహరీ గోడల నిర్మాణం, నీటి ప్రవాహ అడ్డంకిని ప్రత్యక్షంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం తహశీల్దార్ పార్థసారథి, ఆర్ అండ్ బి , ఇరిగే షన శాఖ అధికారులు అక్కడికి చేరుకుని చెరువు నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న గోడను కూల్చి వేశారు. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తునారు.

# బాలాపూర్ గణనాథుని హుండీ ఆదాయం 18 లక్షల 6,000

★ వినాయక నవరాత్రుల్లో భాగంగా భక్తులు సమర్పించిన కానుకలు



బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితిబాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 24): ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బాలపూర్ గణనాథుని నవరాత్రుల్లో భాగంగా భక్తులు సమర్పించిన హుండి ఆదాయం 18,06,000 అని లెక్కించడం జరిగిందని గణేష్ ఉత్సావ సమితి పేర్కొన్నారు. గణేష్ ఉత్సవాలలో భాగంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక నవరాత్రులలో భాగంగా భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించడం జరిగిందని ఈ హుండీ ద్వారా 18,06,000 రూపాయల ఆదాయం లభించడం జరిగిందని మంగళవారం గణేశ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి తో పాటు సభ్యులు తెలిపారు. పోలీసు శాఖ వారికి ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఉత్సవ సమితి వారు మాట్లాడుతూ.... గణేష నిమజ్జనం ఉత్సవం ప్రశాంతంగా ముగియడానికి సహకరించిన బాలాపూర్ సిఐ భూపతి ఎస్సై శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఇదిలా ఉండగా బాలాపూర్ గణనాథుడికి ప్రత్యేకమైన బందోబస్తు ఏర్పాటు చేసిన డిసిపి సునీత రెడ్డికి ఏసీపీ లక్ష్మి కాంత్ రెడ్డికి ట్రాఫిక్ డిసిపి కి హృదయపూర్వక సుమాంజలి అర్పించారు. అలాగే బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ సిబ్బందికి జలపల్లి మునిసిపల్ కమిషనర్ సిబ్బందికి అలాగే చంద్రయాన్ గుట్ట గ్రేటర్ హైదరాబాద్ బల్దియా అధికారులకు బాలాపూర్ గణేశ ఉత్సవ సమితి ద్వారా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ పోలీస్ స్టేషన్ సీఐ భూపతి, ఎస్ఐలు,గణేష్ ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి పర్యటన సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

★ నల్సార్ యూనివర్సిటీ 21వ, స్నాతకోత్సవంలో పాల్గొననున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ★ మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24)ః నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా గౌరవ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేయుచున్న సందర్భంగా అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ విసి హాల్ లో నిర్వహించిన సమీక్షా సమావేశానికి అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి కలెక్టరు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ... ఈ నెల 28న నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా గౌరవ భారత రాష్ట్రపతి విచ్చేయున్న సందర్భాన్ని పురస్కరించుకొని సంబంధిత శాఖల అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రపతి ప్రత్యేక విమానంలో జిల్లాలోని హకీంపేట్ ఎయిర్ పోర్టుకు ముందుగా చేరుకొంటారని అక్కడ అవసరమైన ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు కలెక్టరు సూచించారు. నల్సార్ యూనివర్సిటీలో నిర్వహించే కార్యక్రమంలో ప్రతి విభాగానికి ఒక అధికారిని నియమిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని కీసర ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి కి సూచించారు. రోడ్ల మరమ్మత్తులు, రెడ్ కార్పెట్లు, నిరంతరాయ విద్యుత్తు, పుష్పలంకారణ, వైద్య శిబిరాలు, అంబులెన్సు, సీటింగ్, మొబైల్ టాయిలెట్స్, పాసులు వంటి ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేస్తుకుంటూ సకాలంలో పనులు పూర్తి చేయాలని కలెక్టరు ఆదేశించారు. నల్సార్ యూనివర్సిటి అధికారులను సమన్వయం చేసు కుంటూ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను పరిశీలిస్తూ పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టరు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికార యంత్రాంగం అవసరమైన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలని అలాగే గౌరవ భారత రాష్ట్రపతి తిరిగి వెళ్ళే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు కలెక్టర్ గౌతమ్ చేశారు. ఈ సమావేశంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, అర్ అండ్ బి జిల్లా అధికారి శ్రీనివాసులు,వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.రఘునాథ స్వామి, పోలీసు, విద్యుత్తు, పర్యాటక శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పులిమామిడి గ్రామాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



నవాబుపేట్ మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 24)ః మండల పరిధిలోని పుల్ మామిడి గ్రామాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ సుధీర్. గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను, అంతర్గత మురుగునీటి కాలువలను, గ్రామంలోని రోడ్లను, పరిశీలించారు. అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించగా టీచర్ ఆలస్యంగా రావడంతో చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కు సంబంధించిన పనులను పరిశీలించి ఫర్నిచర్ తరగతి గదులలో ఏర్పాటుచేసిన సౌకర్యాలను విద్యుత్తు లైట్లు, ఫ్యాన్లు ఫర్నిచర్, మరుగుదొడ్లను, నల్లాలను పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల లోని విద్యార్థులకు అందిస్తున్నటువంటి అక్షయపాత్ర భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు సరిపోతుందా అని ప్రధానోపాధ్యాయుల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా ఏర్పాటుచేసిన తరగతి గదులలో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ లేకపోవడంతో ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి అరగంట విద్యుత్ ఇవ్వాలని కోరారు. తరగతి గదిలో ఏర్పాటు చేసిన లైట్లు ఫ్యాన్లను ఫర్నిచర్ మరియు మరుగుదొడ్ల లోని సౌకర్యాలను నల్లాలు సరిగ్గా ఏర్పాటు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదొడ్లలో నల్లాలు సరిగ్గా లేకుంటే ఎలా ఉపయోగించుకుంటారని ప్రశ్నించారు. పక్కనే ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించగా ఫ్యాన్లు లైట్లు అందించినప్పటికిని వాటిని బిగించకపోవడం ఏమిటని ప్రశ్నించగా ఇక్కడికి విద్యుత్ సరఫరా లేదని వారు సమాధానం ఇచ్చారు. ఈరోజే విద్యుత్తును తీసుకొని ఫ్యాన్లు లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం తరగతి గదులలో విద్యార్థులు తో పాఠ్యపుస్తకాలను చదివించగా తెలుగు కూడా చదవలేని స్థితిలో ఉన్నట్లు గమనించి ఉపాధ్యాయులకు నెల తర్వాత వస్తాను చదవడం రాయడం వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో అనురాధ, ఎంపీ ఓ విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు శిరీష, గ్రామస్తులు మాజీ సర్పంచి ఎంపిటిసి భీంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి భాను, పాఠశాల చైర్మన్ రమాదేవి, వివో ఏ గాయత్రి గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో పాడి గేదెలు మృతి

★ లబోదిబోమంటు కన్నీరు పెట్టుకున్న పాడి బాధితుడు

★ ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్న బాధితుడు మునుగాల రవికుమార్



నవాబుపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24)ః విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి చెందిన ఘటన నవాబుపేట మండల పరిధిలోని చించల్ పేట్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది .బాధిత రైతు మునుగాల రవికుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చించల్ పేట్ గ్రామం సమీపంలో ఓ విద్యుత్ స్తంభంకు ఉన్న ట్రాన్స్ ఫార్మర్ కు రెండు గేదెలు విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాయి. మృతిచెందిన గేదెల విలువ రూ.లక్ష 80 వేలు వరకు ఉంటుందని చెప్పాడు.గేదెలు మృతిచెందటంతో తమ కుటుంబ జీవనాధారం కోల్పోయామని, ప్రభుత్వం అలాగే ప్రజాప్రతినిధులు,అధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

# పోశకాహార ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలి : ఆమనగల్లు సిడిపిఓ శాంతిరేఖ



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 24): చిరుధాన్యాలు, పప్పుదినుసులు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్ల లో ఎక్కువ పోశకవిలువలు కలిగివుంటాయని ఆమనగల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎల్.శాంతిరేఖ అన్నారు. పోశాకాహార ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని ఆ మె కోరారు. పోశకాహార మాసోత్సవాలలో భాగంగా మంగళవారం ఆమనగల్లు ఐసిడిఎస్ సెక్టార్‌లో అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పోశకాహార ప్రాముఖ్యతపై బాలింతలు, గర్భిణీలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ శాంతిరేఖ , ప్రభుత్వాసుపత్రి వైద్యురాలు మంజులాదేవి, హెల్త్ సూపర్‌వైజర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ఆకుకూరలు, చిరుధాన్యాలు, పండ్ల వంటివాటితో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోశకాలు లభిస్తాయని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యలక్ష్మికి హాజరై అంగన్‌వాడీలో ఏర్పాటుచేసే పోశకాహారం తీసుకోవాలని, అదేవిధంగా క్రమం తప్పకుండ ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలు భుజించాలని సూచించారు. అదే విధంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ రోగనిరోధకశక్తి పెంపుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అనిత, ఉమ, ఏఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ డిస్మెంటల్ చేయాలని కాలనీవాసుల వినతి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): ఆమనగల్ పట్టణ నడిబొడ్డున ఉన్న శిధిలావస్థకు చేరి వృధాగా వున్న బీసీ హాస్టల్ పురాతన భవనాన్ని వెంటనే డిస్మెంటల్ చేయాలని శ్రీనివాసకాలనీవాసులు మంగళవారం ఆమనగల్లు మున్సిపల్ కమీషనర్, పాలకవర్గానికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బిసి వసతిగృహం గతకొన్నేండ్ల కాలంగా నిరూపయోగంగా ఉండటంతో అందులో చెత్తాచెదారం వేయడంతో పాటు చేపల మార్కెట్ పక్కనే ఉండటంతో చేపల వ్యర్థాలను అక్కడ పారవేస్తున్నందున తీవ్ర దుర్గంధం రేగి అనేక అవస్థలు పడుతున్నట్లు వాపోయారు. ఈ మేరకు కాలనీవాసులంతా మున్సిపాలిటి కార్యాలయం వద్దకు చేరుకొని చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య కమిషనర్ వసంతలకు వినతిపత్రం అందజేసి వసంతలతో తమ గోడును వెల్లబోసుకున్నారు. కాలనీమధ్యలో నిరుపయోగంగా ఉన్న బీసీ హాస్టల్ వసతిగృహాన్ని డిస్మెంటల్ చేసి తమ ఆరోగ్యాలు కాపాడాలని ఈ సందర్భంగా కాలనీవాసులు పాలకవర్గాన్ని అధికారులను వేడుకున్నారు. పాడుబడి ఉన్న వసతి గృహంలో దుర్వాసన వెదజల్లుడంతో కాలనీలో అంటువ్యాధులు ప్రభలి ప్రజలు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు పాలకవర్గానికి తెలిపారు. అదేవిధంగా ఆమనగల్ – మాడుగుల ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న బీసీ హాస్టల్ వసతి గృహంలో అసాంఘిక కార్యక్రమాలు చోటుచేసుకుంటున్నట్లు కాలనీవాసులు అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తెచ్చారు. అంతేగాకుండ రాత్రి వేళల్లో హాస్టల్ సమీపంలో ఉన్న నివాసగృహాలకు చిన్నారులు, మహిళలు చేరుకోవాలంటే భయం భయంతో వెల్లాల్సిన పరిస్థితి దాపురించినట్లు కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వినతిపత్రం అందజేసినవారిలో కాలనీవాసులు బిక్కుమాండ్ల మురళి, సాయి, పూసల తిరుమలేష్, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

# స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలి : కౌన్సిలర్ ఉషారాణి

గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24) : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. మంగళవారం నాగార్జున గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శారదా విద్యానికేతన్‌లో స్వచ్ఛత హీ సేవ 2024 కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ ఉషారాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. వారంలో రెండు గంటలు స్వచ్ఛత కోసం ప్రతి ఒక్కరూ అంకితం ఇవ్వాలన్నారు. చుట్టుపక్కల ఇంట్లో, బయట చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయకుండా చెత్తబుట్టలను వినియోగించి పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రతి విద్యార్థి టీచర్లు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగమై వంద మందిని మార్చి గ్రామాలు, పట్టణాలు, దేశమంతా క్లీన్‌గా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పూర్ణిమ భరత్‌కుమార్, వార్డు ఆఫీసర్ మంజుల, జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే...మనం ఆరోగ్యంగా ఉంటాం

★స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24):మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే మనమందరం ఆరోగ్యంగా ఉంటామని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ ఏ.వాణి రెడ్డి ప్రజలకు సూచించారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధి శ్రీశైలం ప్రధాన రహదారి పై ఉన్నటువంటి చెత్తను మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి తొలగించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. జల్ పల్లిలో నివసిస్తున్నప్రజలందరూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని స్వచ్ఛతాహి సేవ కార్యక్రమానికి సహకరించాలన్నారు. మన ప్రాంతం శుభ్రంగా ఉంటే జల్ పల్లి మున్సిపాలిటీ స్వచ్ఛగా మారుతుందన్నారు. రోడ్ల వెంబడి చెత్తను వేయకుండా చెత్త ట్రాలీలోనే వేయాలన్నారు.చెత్తను రోడ్ల వెంబడి వేయడంతో అది పేరుకుపోయి, దోమలు, కీటకాలు వృద్ధి చెంది తిరిగి మన ఆరోగ్యానికే ప్రమాదకరంగా మారుతుందని జల్ పల్లి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎయిర్పోర్ట్ హెల్త్ ఆర్గనైజేషన్ డాక్టర్ శివతేజ, పావని, మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, మున్సిపల్ జవాన్లు హరినాథ్, శ్రీను, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్‌ను కలిసిన...మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 24):ఇటీవల నూతనంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి తెలిపారు. వారితోపాటు మీర్పేట్ మాజీ సర్పంచ్ పల్లె పాండుగౌడ్, మాజీ ఎంపీటీసీ రవి గౌడ్, సిద్దాల బాలప్ప, కోఆప్షన్ సభ్యులు జంగయ్య గౌడ్, నాగేందర్ గౌడ్, ప్రమోద్ పెండ్యాల సత్యనారాయణ, రామిడి బుచ్చిరెడ్డి, తదితరులు ఉన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను నేరుగా ప్రజలలోనికి తీసుకువెల్లి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు.

# షాద్‌నగర్ డిటెక్టవ్ ఇన్‌స్పెక్టర్‌గా ప్రశాంత్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ : షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్‌గా ప్రశాంత్ మంగళవారం బాధ్యతలు చే పట్టారు. గతంలో ఇక్కడ డిఐగా పనిచేసిన రాంరెడ్డి ఓ కేసు విషయంలో ఆరోపణలు ఎదుర్కోవడంతో సస్పెన్షన్‌కు గురయ్యాడు. అతని స్థానంలో రంగారెడ్డి జిల్లా ఏసీబీ శాఖలో విధులు నిర్వహించిన ప్రశాంత్ ను షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ గా నియమించారు.



# అనుమానంతో భార్యను చితకబాదిన భర్త

★ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న భార్య – శంషాబాద్ లిమ్స్ ఆస్పత్రిలో చికిత్స



కొత్తూర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): కొత్తూర్ మండలం తిమ్మాపూర్‌కి చెందిన కోస్గి జంగయ్య అనే వ్యక్తి తన భార్యపై కోస్గి అనితను గత సంవత్సరం నుండి అక్రమ సంబంధం నెపంతో మానసికంగా, శారీరకంగా వేధిస్తూ ఈనెల 23న ఉదయం 10 గంటలకు అనితను తీవ్రంగా కొట్టి గాయపర్చినట్లు కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం తిమ్మాపూర్‌కు చెందిన కోస్గి జంగయ్య తన భార్య అనితపై అక్రమ సంబంధం నెపంతో దాడిచేసి తీవ్రంగా గాయపర్చడంతో కుటుంబీకులు ఆమెను శంషాబాద్ లిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనిత అన్న బక్కని రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కోస్గి జంగయ్యపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సి.ఐ వివరించారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

★కొడిచెర్లలో లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి



కొత్తూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 24): మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొంగళ్ళ హరినాథ్‌రెడ్డి అన్నారు. మహిళాభ్యుధయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కొత్తూరు మండలంలోని కొడిచెర్లలో మంగళవారం కాంగ్రెస్ గ్రామకమిటి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా మంజూరైన 500 రూపాయలకు వంటగ్యాస్ సిలిండర్ లబ్ధిదారులకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొంగళ్ళ హరినాథ్ రెడ్డి చేతులమీదుగా ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నివర్గాల అ భ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇతోధిక ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేసి తీరుతుందని హరినాథ్‌రెడ్డి ఉద్ఘాటించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌గ్రామకమిటి అధ్యక్షులు మల్లికార్జున్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య, యూత్ ప్రెసిడెంట్ చందురెడ్డి, మైపాల్ రెడ్డి, కృష్ణ, నవీన్, శ్రీధర్, మల్లయ్య, నరేందర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కమ్యూనిటిహాల్ నిర్మాణానికి రూ. 10లక్షలు మంజూరు

★వివరాలు వెల్లడించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వస్పుల జంగయ్య



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 24): ఆమనగల్లు మున్సిపాలిటి 5వ వార్డు పరిధిలోని నవచైతన్య కాలనీలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి 10లక్షల రూపాయల నిధులు మంజూరుచేసినట్లు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వస్పుల జంగయ్య తెలిపారు. ఈ మేరకు నిర్మాణ దశలో 5లక్షల రూపాయల చెక్కును మంగళవారం ఆయన కాలనీవాసులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కమ్యూనిటి హాల్ నిర్మాణానికి నిధులు మంజూరుచేసిన ఎమ్మెల్యేకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జంతుక జానయ్య,వగ్గు మహేష్, పులికంటి పెద్ద మైసయ్య ,జంతుక బాలరాం, పులికంటి చిన్నమైసయ్య, జంతుక శంకర్, జంతుక కిరణ్ ,బాలకృష్ణ ,జంతుక సురేష్,, జంతుక కృష్ణ, ఒగ్గు వినయ్,ఒగ్గు శ్రీను , రాజు ,శివ ,సురేష్ , తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.